# ఘనంగా జననేత హరీష్ రావు జన్మదిన వేడుకలు

**- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం - జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ - అన్నదాన కార్యక్రమం**
**- కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన వేడుకలు తెలిపిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ శ్రేణులు**





**సంగారెడ్డి టౌన్, జూన్ 03 (జనంసాక్షి):** తెలంగాణ మాజీ మత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో జన్మదిన వేడుకలను నిర్వహించారు హరీష్ రావు బర్త్ డే ను పురస్కరించుకొని రక్తదాన కార్యక్రమం, సంగారెడ్డి జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం, కేక్ కటింగ్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన పురస్కరించుకొని హరీష్ రావుకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, శ్రీధర్ రెడ్డి, పొన్న రాజేందర్ రెడ్డి, పొన్న దశరథ్ రెడ్డి, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు

# కొమురవెల్లిలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- ఉపాధి హామీ రక్షణకై కూలీలు ఉద్యమించాలి**
**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రె శ్రీనివాస్**



**చేర్యాల, జూన్ 03 (జనంసాక్షి):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కొమురవెల్లిలో ఈనెల12న జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, సీ.సీకోట సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం చేర్యాల మండలం చిట్యాల గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో కలిసి మాట్లాడుతూ.. ఉపాధి హామీ రక్షణ కోసం ఉపాధి కూలీల, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కోసం, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా పథకం పేరు మార్చి విబీజీ రాంజీ పేరుతో బడ్జెట్లో కేటాయింపులు తగ్గించి ఉపాధిని పేదలకు దూరం చేసే విధానాలను తీసుకొస్తుందని, ఉదయం మధ్యాహ్నం రెండు సార్లు ఫోటోలు అప్లోడ్ చేయడం, సాంకేతిక సమస్యలతో హాజరు పడకపోవడం పని దినాలు పెంచకపోవడం అనేక ఇబ్బందులకు గురి చేస్తూ కూలీలలు ఉపాధి హామీకి దూరం చేసే కుట్రలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ పేదలుగా ఉన్న వ్యవసాయ కూలీలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక అర్హులైన వారందరికీ కూడా పెన్షన్లు అందడం లేదని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు ఇస్తామని అనేక రకాల హామీలు ఇచ్చి పేదలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో వ్యవసాయ కార్మికులకు అండగా బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండ్ర రవీందర్, మల్కని ఎల్లయ్య, సుర్ణ తిరుపతి, షెంబయ్య పాల్గొన్నారు.

# బెజ్జంకిలో ఘనంగా హరీష్‌రావు జన్మదిన వేడుకలు



**బెజ్జంకి, జూన్03 (జనంసాక్షి):** మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా ఆనందోత్సవాలతో నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెడుతూ ఆనందంగా తమ ప్రియతమ నాయకుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అభి వృద్ధికి, రైతుల సంక్షేమానికి హరీష్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా హరీష్ రావు గుర్తింపు పొందారని అన్నారు.తమ ప్రియతమ నాయకుడు ఆయురారోగ్యాలతో,దీర్ఘాయుష్యులతో ఆనందంగా ఉండాలని కార్యకర్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతి నిధులు, యువజన నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్



**బెజ్జంకి,జూన్ 3,(జనంసాక్షి):** మండలంలోని చిలాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రావుల మొండయ్య తల్లి ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్ర పటానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా ఇటీవల మృతిచెందిన ఆర్టీసీ కండక్టర్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు.మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పి,ఈ కష్టకాలాన్ని అధిగమించే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.అలాగే మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,చిలాపూర్ పల్లి సర్పంచ్ ఎర్రవెల్లి శ్రీనివాస్,రామలింగారెడ్డి,అమరేందర్ రెడ్డి,మల్లికార్జున్,ఉపసర్పంచ్ రాధారం హరీష్,శ్రీనివాస్,రాజు,తిరుపతి,శేఖర్ బాబు,బాలయ్య పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీశ్ రావును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి జూన్ 03 (జనంసాక్షి):** హైదరాబాద్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావును సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి, ఆయురారోగ్యాలతో పాటు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, హరీశ్ రావు ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడని, ఆయన రాజకీయ ప్రస్థానం ఎంతోమంది యువ నాయకులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ అభి వృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుల్లో హరీశ్ రావు ఒకరని కొనియాడారు. జన్మదిన సందర్భంగా హరీశ్ రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలకు మరింత కాలం సేవలందించేలా భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి ఉన్నారు.

# ఇన్-సర్వీస్ టీచర్లకు ప్రత్యేక టెట్: ప్రభుత్వ నిర్ణయంపై హర్షం



**మెదక్ మే 3 (జనంసాక్షి):** ఉపాధ్యాయులకు ఇది నిజంగా ఒక పెద్ద ఊరట కలిగించే శుభవార్త! ఏటా జరిగే రెండు సాధారణ టెట్ (టెట్ ) లతో పాటు, ఇన్-సర్వీస్ టీచర్ల కోసం రెండు ప్రత్యేక టెట్‌లు నిర్వహించడానికి అనుమతి మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (మెమో నం. 2691/సెర్ .ఐఐఐ/2026-2 జారీ చేయడం అత్యంత అభినందనీయం. ఉపాధ్యాయుల ఆవేదనను అర్థం చేసుకొని, వారి భవిష్యత్తుకు భరోసానిచ్చిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. 31 ఆగష్టు, 2028 లోగా ఇన్-సర్వీస్ టీచర్లందరూ తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత సాధించాలని అపెక్స్ కోర్ట్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ గడువును దృష్టిలో ఉంచుకొని, ఉపాధ్యాయుల ప్రయోజనాల కోసం ఉపాధ్యాయ సంఘాలు, పి ఆర్ టి యు టి ఎస్ అలాగే టీచర్ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి గారు కూడా ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని బలంగా తీసుకొని వెళ్ళినందునే ప్రత్యేక టెట్ నిర్వహణ ఉత్తర్వులు వచ్చాయి.

సాధారణ అభ్యర్థులతో కాకుండా, ఇన్-సర్వీస్ టీచర్లకు నిర్వహించనున్న ప్రత్యేక టెట్ తో తమకు లభించిన ఈ ప్రత్యేక అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలి. అపెక్స్ కోర్టు గడువు విధించిన లోపే అర్హత సాధించడానికి ఈ రెండు ప్రత్యేక టెట్‌లు ఉపాధ్యాయులకు ఒక సువర్ణావకాశం. ప్రభుత్వం తీసుకున్న ఈ ఉపాధ్యాయ అనుకూల నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. ఇన్-సర్వీస్ టీచర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, విజయవంతంగా టెట్ పూర్తి చేయాలని ఆకాంక్షిస్తున్నాను. ఎల్ మల్లారెడ్డి అన్నారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత



**బెజ్జంకి, జూన్03, (జనంసాక్షి):** మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో బుధవారం 9వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన ఇద్దరు విద్యార్థినీ, విద్యార్థులకు మాజీ సర్పంచ్ దారం లక్ష్మితిరుపతి రెడ్డి కుమారుడు డాక్టర్ దారం అశోక్ రెడ్డి రూ.5,000 చొప్పున మొత్తం రూ.10,000 నగదు బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా దారం అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు.అనంతరం సర్పంచ్ బిగుల్లా మోహన్ మాట్లాడుతూ గతంలో కూడా పదవ తరగతి విద్యార్థిని బండి తేజశ్రీ కి పదివేల రూపాయలు బహుమతిగా ఇచ్చి విద్యార్థిని,విద్యార్థులకు ప్రోత్సహిస్తు వారి భవిష్యత్తు కోసం మార్గ నిర్దేశం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నటువంటి మన ఊరిలో పుట్టి మన ఊరిలో చదువుకుని మన ముందే డాక్టర్‌గా పనిచేస్తున్నటు వంటి అశోక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అనీ అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శేషి వినీత్,ర్యాకం రాజు పాల్గొన్నారు.

# వైభవంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు



**శివ్వంపేట, జూన్ 3 (జనంసాక్షి):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మధినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షుడు, శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరి కృష్ణ, జిల్లా పరిషత్ మాజీ కోప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తా, మండల పరిషత్ మాజీ ఉపాధ్యాక్షులు రేవ రమాకాంత్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, బుధవారం నగరంలోని హరీష్ రావు నివాసం లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు, బొకే, పూల మాలలతో ఘనంగా సన్మానించి, హరీష్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మరికొందరు నాయకులు, మండల ప్రజాప్రతినిధులు స్థానికంగా కేక్ లు కట్ చేసి హరీష్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమయం వారి వెంట కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# క్యాన్సర్‌పై మనోధైర్యమే గొప్ప ఆయుధం

**- డాక్టర్ రామకృష్ణ ప్రసాద్**




**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి):** క్యాన్సర్ వ్యాధికి మనోధైర్యాన్ని మించిన వైద్యం మరొకటి లేదని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ఆంకాలజీ నిపుణుడు డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యశోద ఆసుపత్రిలో రేడియేషన్ ఆంకాలజీ విభాగంలో 'హైపర్‌సైట్' సాంకేతికత ద్వారా క్యాన్సర్ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ కణాలు ఉన్న ప్రాంతానికే రేడియేషన్ అందించడంతో మిగతా శరీర భాగాలపై దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయని వివరించారు. ఈ హైపర్‌సైట్ మిషన్ ఇండియాలో ఎక్కడ లేదని, ఒక్క సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో మాత్రమే కలదన్నారు. ఈ ఆధునిక వైద్య సదుపాయాన్ని సిద్దిపేటతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నామని, వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇప్పటికే అనేక మంది క్యాన్సర్ రోగులకు విజయవంతంగా చికిత్స అందించి కోలుకునేలా చేశామని తెలిపారు. ఈ సమావేశంలో యశోద ఆసుపత్రి ప్రతినిధి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అడుగుజాడల్లో నడిచిన వ్యక్తి హరీష్ రావు

**- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



**సదాశివపేట జూన్ 3(జనంసాక్షి):** సదాశివపేటలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సదాశివపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలిసి కేకును కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ అడుగుజాడల్లో నడిచిన వ్యక్తి తన్నీరు హరీష్ రావు అని పేర్కొన్నారు. ప్రజాసేవే ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హరీష్ రావు రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి మాజీ మంత్రి హరీష్ రావు కృషి చేశారని అన్నారు. హరీష్ రావు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్ లు ఫణి కృష్ణ, కొత్త గొల్ల సోమశేఖర్, నాసిర్, కళిం పటేల్, నాగుల మానెమ్మ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు అక్బర్ హుస్సేన్, ముబీన్, ఖమీల్,మండల ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ మండల యువత అధ్యక్షుడు నరేష్ గౌడ్, సర్పంచులు తొంట కృష్ణ, సంతోష్ గౌడ్, మునిగే సుజాత నవీన్,మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, సత్యనారాయణ,నల్లోల కుమార్, అమరేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సదాశివపేటలో ఘనంగా మాజీ మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలు





**సదాశివపేట జూన్ 3 (జనంసాక్షి):** పట్టణంలో మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సదాశివపేట పట్టణంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా బైక్ ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు హకీం భాయ్, సంగారెడ్డి మండల్ మాజీ జడ్పిటిసి మనోహర్ గౌడ్,సదాశివపేట పట్టణ,మండల పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ గులాబీ జెండాను చేతబట్టినప్పటి నుంచి ఆయన అడుగుజాడల్లో నడిచిన వ్యక్తి తన్నీరు హరీష్ రావు అని పేర్కొన్నారు. 2001 నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కేసీఆర్‌తో కలిసి ప్రతి జిల్లాను సందర్శిస్తూ ఉద్యమకారులను ఉత్తేజపరిచిన నాయకుడని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కేసీఆర్ ప్రభుత్వంలో హరీష్ రావు ఇరిగేషన్, ఆర్థిక శాఖ మంత్రిగా సమర్థవంతంగా పనిచేశారని తెలిపారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని, ఆర్థిక శాఖ మంత్రిగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, చౌదరి ప్రకాష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోదూరు అంజయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శేరీల గ్రామంలో బడిబాట కార్యక్రమం



**వెల్దుర్తి, జూన్ 3 (జనంసాక్షి):** శేరీల గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ఎంఈఓ బుచ్చేస్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల వద్దకే వెళ్లి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు, ముఖ్యంగా శేరీల గ్రామానికి ప్రీ ప్రైమరీ స్కూల్ సాంక్షన్ కావడం జరిగిందని ముఖ్యంగా నాలుగు సంవత్సరాల పిల్లలను ఈ ప్రీ ప్రైమరీలో చేర్పించాలని యూకేజీ నుండి ఆంగ్ల మాధ్యమంలో బోధించడం జరుగుతుందని దీనివల్ల శేరీల స్కూల్‌కి టీచర్‌తో పాటు ఒక ఆయాను ప్రభుత్వం కేటాయిస్తుందని ఎంఈఓ తెలిపారు ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చి వారి ఉజ్వల భవిష్యత్తుకు పాటలు వేయాలని ఎంఈఓ బుక్‌చేసి నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి హై స్కూల హెచ్ఎం సాంబయ్య తో పాటు పలువురు టీచర్లు, గ్రామ సర్పంచ్ బంజ మంజుల రవి పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలు



**నర్సాపూర్ జూన్ 3 (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు జన్మదిన సందర్భంగా బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా కెక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి సంక్షేమం బాటలో 10సం,, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పంబల్ల భిక్షపతి,మాజీ మున్సిపల్ చైర్మన్ నయుమొదిన్, షేక్ హుస్సేన్, మోహిస్,బాల్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు గౌడ్,శేకర్, తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లిలో చెత్త బుట్టల పంపిణీ తడి పొడి చెత్తను వేరు చేయాలని అధికారుల పిలుపు



**చౌటుప్పల్, జూన్ 03 (జనంసాక్షి):** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ పంచాయతీలో స్వచ్ఛత వైపు మరో అడుగు పడింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో ప్రతి ఇంటికి తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా సేకరించేందుకు వీలుగా చెత్త బుట్టలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలోని ప్రతి ఇంటికి ఉచితంగా చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఎంపీడీవో కే. శంకర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ. గ్రామస్తులందరూ రేపటి నుంచే తడి చెత్తను పొడి చెత్తను విడివిడిగా బుట్టల్లో వేసి గ్రామ స్వచ్ఛతకు సహకరించాలని కోరారు. చెత్త బుట్టలను పంపిణీ చేసిన సర్పంచ్ రాజు ను ఎంపీడీవో శంకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో ఎంపీఓ పి. సువర్ణ పంచాయతీ కార్యదర్శి షూలామతి ప్రభాకర్ రెడ్డి వివిధ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖాధికారిని కలిసిన తెలంగాణ టిటియు నాయకులు



**సంగారెడ్డి, జూన్ 03 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా నూతన విద్యాశాఖాధికారినిగా బాధ్యతలు చేపట్టిన రోహిణికి తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి.టి.యు) సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలిశారు.బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టి.టి.యు జిల్లా అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం. మోహన్, జిల్లా సహధ్యక్షులు బట్టు నర్సింహారాజు, రాములు, మహిళా కార్యదర్శి సౌజన్య,నాయకులు జగన్ మోహన్,గోరక్ నాథ్,డీఈఓ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.టి.యు రాష్ట్ర నాయకులు మొగులయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ రావు, బిఎన్ రాజు పాల్గొన్నారు.

# హరీష్‌రావు పేరిట ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**ఝరాసంగం, జూన్3 (జనంసాక్షి):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎల్లప్పుడు సల్లంగా ఉండేలా చూడు స్వామి.. అంటూ జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు సంగమేశ్వర స్వామి వేడుకున్నారు. బుధవారం మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించి హరీష్ రావు పేరిట అర్చన చేయించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి కృపతో హరీష్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక కొడితే కఠిన చర్యలు తప్పవు

**- హవేలి ఘనపూర్ తాసిల్దార్ సింధు రేణుక**



**మెదక్ మే 3(జనంసాక్షి):** మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం సర్దన గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న ఆర్ఐ సిద్దు వారి సర్దన గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్లు హవేలీఘన్పూర్ మండల ఆర్ఐ సిద్దు తన సిబ్బందితో బుధవారం ఉదయం 11.30 నిమిషాలకు సర్దన గ్రామానికి వెళ్లగా ఎలాంటి పర్మిషన్ లేని అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిద్దు దానిని మండల ఆఫీసుకు తరలించారు మండల తాసిల్దార్ సింధు రేణుకను వివరణ పర్మిషన్ లేని ఇసుక కొడితే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాటిని పట్టుకొని ఇప్పటికి సుమారు 20 నుంచి 25 టాక్టర్లను బైండోవర్ చేసినట్లు ఆమె తెలిపారు ఓన్లీ ఇంది రమ్మ ఇళ్లకు మాత్రమే పర్మిషన్ ఇస్తాము తప్ప అక్రమంగా ఇసుక కొడితే కఠిన చర్య తప్పవాన్ని ఆమె హెచ్చరించారు బుధవారం సర్ధన గ్రామంలో పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్లు బైండోవర్ చేసినట్లు ఆమె తెలిపారు

# హరీష్‌రావు వందేళ్లు చల్లగా ఉండాలి



**తూప్రాన్ మే 4(జనంసాక్షి):** తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి, జనహృదయ నేత తన్నీరు హరీష్ రావు మరిన్ని ఉన్నత పదరించి వందేళ్లు చల్లగా ఉండాలని దేవుని కోరుకుంటున్నట్లు గజ్వేల్ టిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి లు తెలిపారు. హరీష్ రావు మరిన్ని జన్మదిన ఉత్సవాలు జరుపుకోవాలని అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జన్మదిన వేడుకలు తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద జరిగిన జన్మదిన వేడుకలు కార్యక్రమంలో కేకు కట్ చేసి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని వచ్చేది బీఆర్ ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్ గారి ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సమత కాశి రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు జైపాల్ రాథోడ్ రాములు ప్రియాంక, నాగేష్, సత్తార్ బి. అర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి, పట్టణ జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, వివిధ గ్రామాల సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ధాన్యం లోడింగ్ ప్రక్రియ త్వరగా తరలిస్తున్నాము

**- హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక**



**మెదక్ మే 3 (జనంసాక్షి):** హవేలి ఘనపూర్ మండలంలో 36 సెంటర్లు ఉండగా 6 సెంటర్లు క్లోజ్ అయినట్టు తాసిల్దార్ సింధు రేణుక తెలిపారు మొత్తం మండలంలో 36 సెంటర్లు ఉండగా ఇప్పటివరకు 2 లక్షల 40000 క్వింటాల టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు మిగిలిన నలభై వేల క్వింటాల టన్నుల ధాన్యం ఉన్నాయని ఈ వారంలో మొత్తం 40 వేల క్వింటాల ధాన్యాన్ని హవేలి ఘనపూర్ మండలం మరియు మెదక్ మండలం నిజాం షుగర్ ఫ్యాక్టరీ గోదాములకు తరలిస్తున్నట్టు ఆమె తెలిపారు రెండు మూడు రోజుల్లో 10 సెంటర్లు పూర్తి అవుతున్నట్లు మిగిలిన 16 సెంటర్లను వారం రోజులుగా పూర్తి చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని ఆమె తెలిపారు.

# వడ్ల కొనుగోలు తొందరగా పూర్తి చేయాలి

**- బూరుగుపల్లి రైతులు ఆందోళన సంపూర్ణ మద్దతు తెలిపిన బిజెపి**



**మెదక్ మే 3 (జనంసాక్షి):**హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి రైతుల ఆందోళనకు బిజెపి హవేలీ ఘనపూర్ మండల శాఖ సంపూర్ణ మద్దతు

**హవేలీ ఘనపూర్:** వడ్ల కొనుగోలు కేంద్రాల్లో నెల కొన్న లారీల కొరత, ఇతర సమస్యలను నిరసిస్తూ, ధాన్యం సేకరణలో జరుగుతున్న ఆలస్యానికి వ్యతిరేకంగా బుధవారం కలెక్టరేట్ ముందట బూరుగుపల్లి గ్రామ రైతులు చేపట్టిన రాస్తారోకో/ధర్నా చేశారు కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ బీజేపీ హవేలీ ఘనపూర్ మండల శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

**ముఖ్యమైన డిమాండ్లు:** లారీల కొరతను తీర్చాలి: కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని వెంటనే తరలించడానికి సరిపడా లారీలను ఏర్పాటు చేయాలి.

**ఆలస్యాన్ని నివారించాలి:** ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, రైతులు ఐలాల వద్ద రోజుల తరబడి వేచి ఉండకుండా చూడాలి.

**రైతులకు రక్షణ కల్పించాలి:** అకాల వర్షాల ముప్పు పొంచి ఉన్నందున, తడిసిన ధాన్యాన్ని కూడా ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. రైతుల పొట్ట కొడుతూ, వారి శ్రమను నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల, ప్రభుత్వ వైఖరిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు.

# ఖాజీపల్లి ఐకేపీ సెంటర్‌లో లారీల కొరత

**- రైతుల ఆవేదన పట్టించుకోని అధికారులు**



**మెదక్ మే 3(జనంసాక్షి):** మెదక్ మండలం ఖాజీపల్లి గ్రామంలోని ఐకేపీ (ఐకేపీ) కొనుగోలు కేంద్రంలో లారీల కొరత తీవ్రంగా ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటను కేంద్రానికి తీసుకొచ్చి రోజుల తరబడి ఎదురుచూస్తున్నప్పటికీ, సరుకు తరలించేందుకు తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో లేకపోవడంతో ధాన్యం నిల్వలు పేరుకుపోతున్నాయిరైతులు తమ పంటను అమ్మకానికి తీసుకొచ్చిన తర్వాత వెంటనే తరలింపు జరుగుతుందని ఆశించినా, లారీల కొరత కారణంగా కొనుగోలు ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండుటెండల్లో ధాన్యం బహిరంగ ప్రదేశాల్లో ఉండటంతో నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని వారు చెబుతున్నారు.

# అట్టహాసంగా తన్నీరు జన్మదిన వేడుక



**పాపన్నపేట, జూన్ 3 (జనంసాక్షి):**రాష్ట్ర మాజీ మంత్రి,సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకను ఏడుపాయల్లో భారాస శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం పార్టీ మెదక్ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో హరీష్ రావు పేరిట వనదుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సమీపన కేకు కోసి, హరీష్ రావు సేవలను వారు కొనియాడారు.

# హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో మండల బిజెపి శాఖ సమావేశం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్**



**మెదక్ మే3 (జనంసాక్షి):** బిజెపి మండల శాఖ అధ్యక్షుడు వదలపర్తి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం మండల కేంద్రంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు వల్లాస్ మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు. బిజెపి ఎస్ ఐ ఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ-2026) మండల స్థాయి కార్యాశాల మండల అధ్యక్షుడు వదలపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఎస్ ఐ ఆర్ అసెంబ్లీ ఇంచార్జ్ బి ఎల్ ఏ - 1నల్లాల విజయ్ రావడం జరిగింది, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కల్కి నాగరాజు జిల్లా నాయకులు లోకేష్ అల్లం మధు, మండల ప్రధాన కార్యదర్శి జావాజీ ప్రభు, శ్యామ్, మండల ఉపాధ్యక్షులు సిద్ధి రామ గౌడ్, సాయిబాబా బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీకాంత్ ఎస్సీ మండల అధ్యక్షులు ప్రభాకర్ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు కుమార్ నాయక్ ఓబిసి మార్చ మండల అధ్యక్షులు సత్యం జిల్లా నాయకులు వెంకట్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అంజయ్య, భూత అధ్యక్షులు సుమన్ అనిల్ పంతులు, కృష్ణ మూర్తి,తౌర్య, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# మాజీ మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలు



**టేక్మాల్, జూన్ 3 (జనంసాక్షి):** మాజీ మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలను టేక్మాల్ మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్యన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వీరప్ప మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే నాయకుడు హరీష్ రావు అని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమ్మరి సిద్దయ్య, నాయి కోటి భాస్కర్, బొబ్బిడి సుధాకర్, రవి, సాయిబాబా, రమేష్ నాయక్, రాజేందర్,మల్లేశం,యాదయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్ డబ్లింగ్ పనులపై ఆర్డీఓ సమీక్ష



**తూప్రాన్ మే 3(జనంసాక్షి):** రైల్వే అధికారులు తహసీల్దార్లతో కలిసి మేడ్చల్ - ముద్ఖేడ్ రైల్వే ట్రాక్ డబ్లింగ్ పనులపై ఆర్డీవో జయచంద్ర రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గతంలో ఈ ప్రాజెక్టు కోసం 2 ఎకరాల 6 గుంటల భూమి ఇచ్చామని భూ సేకరణ కూడా పూర్తయ్యిందని, ప్రస్తుతం అదనంగా 7 ఎకరాల భూమి అవసరమని రైల్వే శాఖ నుంచి రిక్విజిషన్ అందిందన్నారు. ఈ భూ సేకరణ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత తహసీల్దార్‌లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటికే రైల్వే డబ్లింగ్ పనులు ప్రారంభమయ్యాయని, ఈ ప్రాజెక్టు పూర్తయితే రైళ్ల వేగం పెరగడంతో పాటు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రైల్వే కన్సల్టెంట్ రమేష్‌తో పాటు రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# మెదక్ మున్సిపల్ కమిషనర్ నవీన్‌ను సన్మానించిన చైర్‌పర్సన్ రాధిక



**మెదక్, మున్సిపాలిటీ జూన్ 03 (జనంసాక్షి):** మెదక్ మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ నవీన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక ఘనంగా సన్మానించారు.ఈరోజు ఉదయం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో శానిటేషన్ (పరిశుద్ధ్య) పనుల క్షేత్రస్థాయి పరిశీలనకు నూతన కమిషనర్ విచ్చేశారు. ఈ సందర్భంగా వార్డులో పర్యటిస్తున్న కమిషనర్‌ను చైర్‌పర్సన్ రాధిక మర్యాదపూర్వకంగా కలుసుకొని, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మెదక్ పట్టణ మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి నూతన కమిషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకమండలి పూర్తిస్థాయిలో సహకరిస్తుందని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుండి డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టండి

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు జూన్ 3 (జనంసాక్షి):** నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో కొల్లూరు, ఉస్మాన్ నగర్, నాగులపల్లి ప్రాంతాలలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి కేటాయించడం జరిగిందని.. గత కొంతకాలంగా అసాంఘిక శక్తులకు, మత్తు పదార్థాలకు కేంద్రాలుగా తయారవుతున్నాయని.. వెంటనే చర్యలు చేపట్టడంతో పాటు మత్తు పదార్థాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సిపి రమేష్ రెడ్డి.. అతి త్వరలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు డ్రగ్స్ వాడకం మూలంగా ఎదురయ్యే పరిణామాలను ప్రజలకు స్వయంగా వివరించడం జరుగుతుందని తెలిపారు. నిరంతరం నిఘా పెట్టడంతో పాటు దుష్పరిణామాలపై వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

- గ్రామ సర్పంచ్ మ్యాకల మంజుల శ్రీనివాసులు



**ఊర్కొండ, జూన్ 03, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ మ్యాకల మంజుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ్స్ ఇందిర పిల్లల ఆసుపత్రి కల్వకుర్తి ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయిందని గ్రామ సర్పంచ్ మ్యాకల మంజుల శ్రీనివాసులు తెలిపారు.గ్రామ సర్పంచ్ మ్యాకల మంజుల శ్రీనివాసులు మాట్లాడుతూ ఊర్కొండ గ్రామం మరియు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు వారి యొక్క పిల్లల అనారోగ్య సమస్యలు ఏవైనా ఉంటే ఉచిత వైద్య శిబిరంలో చూపించవలసిందిగా కోరారు.ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంలో సుమారు 80 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజయ్స్ ఇందిర పిల్లల ఆసుపత్రి కల్వకుర్తి డాక్టర్లు ఎల్ అర్జున్ చౌహాన్,డాక్టర్ బి గోపాల్ కృష్ణ,హాస్పిటల్ అడ్మిన్ భాస్కర్ రెడ్డి,సిబ్బంది,గ్రామ వార్డ్ మెంబర్స్,పిల్లలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగింది.గ్రామ పెద్దలు పోలే లక్ష్మయ్య,కంఠం రాములు,పోలే నరేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కన్వేయర్ బెల్ట్ లో కాలు చిక్కుకొని వ్యక్తికి గాయాలు



**ఇటిక్యాల, జూన్ 3 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం జింకలపల్లి స్టేజీ సమీపంలోని ఎస్ఎన్ఎస్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు కన్వేర్ బెల్టులో కాలు చిక్కుకొని తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామానికి చెందిన అజయ్ జింకలపల్లి పరిధిలోని ఎస్ఎన్ఎస్ స్టార్చ్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కన్వేయర్ బెల్ట్‌లో కాలు చిక్కుకొని పూర్తిగా నుజ్జునుజ్జయింది. విషయం తెలుసుకున్న కంపెనీ ప్రతినిధులు క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమనాద్రి పోతురాజు బాధితుడిని పరామర్శించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



**తెలకపల్లి, జూన్ 3, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని వివిధ ఫర్టిలైజర్ షాపులలో నకిలీ విత్తనాలు నమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై రమేష్, వ్యవసాయ అధికారి నర్మద తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మోసాల పట్ల జాగ్రత్తలు వహించాలని, అదేవిధంగా ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే వెంటనే సంబంధించిన అగ్రికల్చర్ కార్యాలయంలో ఫిర్యాదు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

- పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి
- నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 3 (జనంసాక్షి):** కొల్చారం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బీట్ వ్యవస్థ అమలు, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని, సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ మోహినొద్దీన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టీజీమ్ అర్ జెసి గర్ల్స్-1 ఫుడ్ సేఫ్టీ పైన ఓరియంటేషన్ కార్యక్రమం విజయవంతం

**మెదక్, మున్సిపాలిటీ జూన్ 03 (జనంసాక్షి):** ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని తెలంగాణ గురుకుల మైనారిటీ విద్యాసంస్థల టీజీమ్అర్ జెసి పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ వార్డెన్లు, కిచెన్ సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ అంశంపై ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని టీజీమ్అర్ జెసి మెదక్ గర్ల్స్-1 కళాశాలలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ స్వదీప్ కుమార్, ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ డాక్టర్ రాజ్‌కుమార్ హాజరై, పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు (పిపిటి) మరియు ప్రొజెక్టర్ ద్వారా ఆహార భద్రతకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఆహారం వండేటప్పుడు పాటించాల్సిన పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార పదార్థాలు మరియు బియ్యం నిల్వ చేసే విధానం, ఆహార నాణ్యతను కాపాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫుడ్ సేఫ్టీ నిబంధనలపై చిత్రాల ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించడంలో డిప్యూటీ వార్డెన్లు మరియు కిచెన్ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అర్ ల్ సి డి. బహుమతి, విజిలెన్స్ అధికారులు గౌస్ పాషా , జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆతిథ్యం వహించిన టీజీమ్అర్ జెసి మెదక్ గర్ల్స్-1 ప్రిన్సిపాల్ ఆర్. సురేఖ పాల్గొన్న అధికారులను, శిక్షకులను అభినందించారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల విద్యాసంస్థల నుండి దాదాపు 136 మంది డిప్యూటీ వార్డెన్లు మరియు కిచెన్ సిబ్బంది ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో





పాల్గొన్నారు. కార్యక్రమ ముగింపు సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి ఆర్. సురేఖ ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించి, వారి సేవలను ప్రశంసించారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన అడ్డుకొని తీరుతాం

- తెలకపల్లి బిఆర్ఎస్వి




**తెలకపల్లి, జూన్ 03,(జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకొని తీరుతామని బిఆర్ఎస్వి నాయకులు వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో పత్రికా సమావేశాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్వి నాయకులు కొమ్ము రాకేష్, రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ కందనూల్ జిల్లా వ్యక్తి ముఖ్య మంత్రి అయ్యి ఈ జిల్లాను అభివృద్ధిలో ఉరుకులు పెట్టిస్తడనుకున్నాం. కానీ గత ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధి పనులకు కొబ్బరి కాయలు కొట్టి శిలపలకాలను పెట్టడం తప్పా ఈ జిల్లా కు ఒరగపెట్టిందేమి లేదని టిఆర్ఎస్ విద్యార్థి, యువజన నాయకులు ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 90 శాతం పనులను పూర్తి చేసిన పాలమూరు వరప్రదాయిని అయినా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుని పండబెట్టి ఈ ప్రాంతాని ఎండబెట్టడానికి కంకణం కట్టుకున్నాడని ఆరోపించారు. ఈ పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయాలానే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంటే పూర్తిస్థాయి బడ్జెట్ కేటాయించి పనులను పూర్తి చేయాడానికి డెడ్‌లైన్ పెట్టి అడుగుపెట్టాలి లేకపోతే ముఖ్యమంత్రి పర్యటనను అడ్డు అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు సొంటె చందు, ఎత్తపు రమేష్, లింగం,తుమ్మ అరుణ్, ఎత్తపు కురుమయ్య, బల్మూర్ మల్లేష్, బందారు శ్రీకాంత్, బుద్దుల మహేష్, మహమ్మద్ రేహాన్, తుమ్మ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డంపల్లిలో వారాంతపు సంత ప్రారంభం




**తెలకపల్లి, జూన్ 3, (జనంసాక్షి):** మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో వారాంతపు సంతను ఆ గ్రామ సర్పంచ్ బొక్క వెన్నెల ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ప్రతి బుధవారం గ్రామంలో కూరగాయలు, ఆకుకూరలు,పండ్లతో పాటు చికెన్,మటన్, చేపలు కూడా సంతలో లభ్యమవుతాయని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా సంతకు తరలివచ్చి సద్వినియం చేసుకోవాలని కోరారు. గ్రామ చుట్టూ పరిధిలోని గౌతమ్ పల్లి, అనంతసాగర్, రాయిపాకుల,వనపట్ల, మంతటి తదితర గ్రామాల ప్రజలకు వారాంతపు సంత దగ్గరగా ఉంటుందని, కేవలం మూడు కిలోమీటర్ల పరిధిలోపలే గడ్డంపల్లి గ్రామం ఉండడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వెన్నెల కోరారు. వినియోగదారులకు అతి తక్కువ రేట్లలోనే అన్ని రకాల కూరగాయలు ఈ సంతలో లభ్యం అవుతాయని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**






**గద్వాల నడిగడ్డ, జూన్ 3 (జనంసాక్షి):** ఈనెల 4న జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ నుంచి వివిధ శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు. ధరూర్ మండలం గుడ్డం దొడ్డి రిజర్వాయర్ వద్ద రెండు హెలిపాడ్స్ ను ఏర్పాటు చేయడంతో సీఎంతో పాటు మంత్రులకు స్వాగతం పలికేందుకు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. పంపు హౌస్ లోపల సీఎం మీటింగ్ ఉంటుందని, వేదిక, ఇతర ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు మెడికల్ టీం, అంబులెన్స్, ఫైర్ వాహనాలను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ నోట్స్ తయారు చేసుకోవాలని, జిల్లా ప్రాజెక్టులతో కూడిన ప్రదర్శనకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, కిందకు విద్యుత్ తీగలు వేలాడకుండా సరి చేయించాలన్నారు. సీఎం పర్యటనలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసు బందోబస్తును నియమించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్,ఆర్డిఓ శ్రీనివాస రావు,డీఎస్పీ మొగిలయ్య,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీగా ఫసల్‌వాదికి జాతీయస్థాయిలో మూడో ర్యాంకు

**- న్యూఢిల్లీలో జాతీయ పురస్కారం స్వీకరించిన జిల్లా కలెక్టర్, గ్రామ సర్పంచ్**




**సంగారెడ్డి, జూన్ 03 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండలంలోని ఫసల్‌వాది గ్రామ పంచాయతీ మహిళా సాధికారత, మహిళలకు అనుకూలమైన సేవలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రతిభ కనబరిచి "ఉమెన్ ఫ్రెండ్లీ థీమ్" కేటగిరీలో జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర పంచాయతీరాజ్, మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్), కేంద్ర సహాయ మంత్రి ఎస్.పీ. సింగ్ బఘేల్ చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. సంగారెడ్డి జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఫసల్‌వాది గ్రామ సర్పంచ్ హరి ప్రసాద్ , పంచాయతీ కార్యదర్శి గోవింద్ శెట్టి ఈ జాతీయ అవార్డును స్వీకరించారు. మహిళల సంక్షేమం, భద్రత, సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, గ్రామాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించే చర్యల ఫలితంగానే ఈ గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి, డిపిఓ మల్లారెడ్డి, డిఎల్‌పిఓ అనిత, ఎంపీఓ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు 100% ప్రభుత్వ పాఠశాలలలోనే జరగాలి

**- ఎంఈఓజి. సురేష్**




**మల్దకల్ జూన్ 3(జనం సాక్షి):** మండల కేంద్రంలోని స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామసభ, ప్రతిజ్ఞ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు కలిసి విద్య యొక్క ప్రాముఖ్యత,పాఠశాలల్లో నాణ్యమైన విద్య,100 శాతం విద్యార్థుల నమోదు, డ్రాప్‌అవుట్‌ల నివారణ, ప్రభుత్వ పాఠశాలలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలపై కరపత్రాలు అందజేసి అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో ప్రతి బాల బాలిక ప్రభుత్వ పాఠశాలలో చేరేలా కృషి చేయాలని,విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు కీలకపాత్ర పోషించాలని ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఎంపీపీ ఎస్ మల్దకల్‌తో పాటు పాలవాయి, మద్దెలబండ, బిజ్వారంల యందు ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు కాబోతున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి 100 శాతం ఎన్రోల్మెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంఈఓ జి, సురేష్, సర్పంచ్ చిట్టెమ్మ, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,జాకీర్ హుస్సేన్, ఐకెపి సిబ్బంది కో ఆర్డినేటర్లు జయరాజ్, రామ కృష్ణ, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

**- బడిబాట కరపత్రాల ఆవిష్కరణలో ఎంఈఓ అబ్దుల్ రహీం**



**ఊర్కొండ జూన్ 03, (జనంసాక్షి):** ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట జడ్పీ హైస్కూల్లో 'బడిబాట' కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 'బడిబాట' కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఎంఈఓ అబ్దుల్ రహీం పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి మరియు సమాజ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మీరు తీసుకుంటున్న చర్యలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. ఈ గ్రామసభలో చర్చించిన ప్రధాన అంశాలు తదుపరి తీసుకోవాల్సిన చర్యల అమలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రాప్-అవుట్‌లను తగ్గించి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఇంటింటి ప్రచారం నిర్వహించడం. సమాజ భాగస్వామ్యం తల్లిదండ్రుల కమిటీల ను క్రియాశీలం చేయడం ద్వారా పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులను భాగస్వామ్యం చేయడం. మౌలిక వసతులు పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై దృష్టి సారించడం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉపసర్పంచ్ రేపాని శ్రీనివాసులు, ఎంఈవో అబ్దుల్ రహీం, ఏపీసీ ఛైర్మన్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**కల్వకుర్తిరూరల్,జూన్ 3,(జనంసాక్షి):** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషనర్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తిమాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మసత్యం,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్నాయక్, మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు జన్మదిన సందర్భంగా వారి నివాసంలో హరీష్ రావుని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్.రాష్ట్ర ఫుడ్ కమిషనర్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్.రాష్ట్ర ఫుడ్ కమిషనర్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,, మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు నిరంతర ప్రజాసేవ, అంకిత భావం, పరిపాలనా దక్షత, తెలంగాణ అభివృద్ధికిచేసిన విశేషకృషిని కొనియాడారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగాహరీష్ రావు ఎంతోమంది యువ నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆయుఆరోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లోమండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ మాజీ వైసిపి ఆనంద్,మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మంగళపల్లి నరసింహ హెచ్ఆర్ మహేష్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇసుక రవాణాకు గ్రామపంచాయతీ బిల్లు

**మిడ్జిల్, జూన్ 3, (జనంసాక్షి):** మండలంలోని బైరంపల్లి గ్రామ శివారులో దుందుభి వాగు నుండి గ్రామ ప్రజలు అవసరాల కోసం ఇసుక రవాణా చేస్తుండగా అరికట్టాల్సిన గ్రామపంచాయతీ బిల్లు పేరుతో 200 రూపాయలు వసూలు చేస్తున్నారని గ్రామస్తులు బుధవారం తాసిల్దార్ రాఘవేందర్ రెడ్డిని కలిసి తెలియజేశారు.మండలంలోని ఎక్కడలేని విధంగా బిల్లు బుక్కులు తయారు చేయడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు వాపోయారు. గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని ఇలాంటి సంఘటనకు పాల్పడుతున్న సంబంధిత గ్రామ సర్పంచి. గ్రామ కార్యదర్శులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌కు తెలియజేశారు.

# బదిలీలు అయిన ఏఈఓలకు సన్మానం



**మల్దకల్ జూన్3 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధ వారం వ్యవసాయ విస్తీర్ణ అధికారులు బదిలీలు జరిగాయని మండల వ్యవసాయాధికారి కె రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్,హారిక మేఘన బదిలీలు అయ్యారు. మండలంలోని పాల్వాయికి సంధ్యారాణి,అమరవాయికి జమీలా,మద్దెలబండకి ప్రసన్న,బిజ్వా రంకి ముంతాజ్ నూతనంగా ఏఈఓలు బదిలీపై వచ్చారు. బదిలీలు అయిన వ్యవసాయ విస్తరణ అధికారులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. మండలానికి వచ్చిన కొత్త వ్యవసాయ విస్తరణ అధికారులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఏఈవోలు మాట్లాడుతూ మండలంలోని రైతులు తమకు అందుబాటులో ఉండి సహకారం అందించారని గ్రామాలలో రైతులు గ్రామ ప్రజలు అందరి సహకారంతో తమ బాధ్యతలను నిర్వర్తించడం జరిగిందన్నారు.

# టిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



**కొత్తపల్లి జూన్ 3 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు జెండా ఆవిష్కరించారు. బుధవారం రోజు టిఆర్ఎస్ కొడంగల్ ఇన్చార్జి నీలి జనార్ధన్ కొత్తపల్లిలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమక్షంలో జెండా ఆవిష్కరించారు. జనార్ధన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రతి మండలము, ప్రతి గ్రామంలో, టిఆర్ఎస్ జండా ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల నాయకులు శివశంకర్, శ్రీశైలం, కే మహిపాల్, నరేష్, ఎన్ రామకృష్ణ, హనుమంతు, కావలి శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి అలంపూర్ నియోజకవర్గ రైతుల బాధలు పట్టవా

**అయిజ, జూన్ 03 (జనంసాక్షి):** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టుల సందర్శన నిమిత్తం రేపు గద్వాలకు విచ్చేస్తున్నారు.సంతోషం కానీ మా అలంపూర్ రైతుల ప్రజల బాధలు మీకు పట్టవా. పక్కన ఉన్న గద్వాల ప్రాజెక్టులు చూస్తున్నారు మరి మా అల్లంపూర్‌లో కాలం నుంచి గత 50 సంవత్సరాల నుండి ఆర్ డి ఎస్ సమస్య చాలా జటిలంగా ఉన్నది. అది మీకు తెలుసు కానీ పక్కన గద్వాలకు వచ్చి ఇక్కడకు ఎందుకు రావడం లేదు. గతంలో మీరు టిడిపిలో ఉన్నప్పుడు 2016 మే 9న ఇదే ఆర్ డి ఎస్ చివరి ఆయకట్టు వరకు నీటి సంపత్ కుమార్ గారు నిరాహార దీక్ష చేస్తే, ప్రత్యేకంగా హైదరాబాద్ నుండి సిందనూరుకు వచ్చి సంఘీభావం తెలిపి ఆర్డిఎస్ చివరి ఆయకట్టు వరకు నీళ్లు వచ్చేంతవరకు మా పోరాటం ఆగదు.

అని ఆరోజు ప్రగల్భాలు పలికి తీరా అధికారం వచ్చిన తర్వాత కనీసం పట్టించుకో పోగా పక్కన ఉన్న గద్వాలకు వచ్చి మా ఆర్డిఎస్ (తుమ్మిళ్ల లిఫ్ట్) సమస్యను ఎందుకు పట్టించుకోవడం లేదు.

గత 50 సంవత్సరాల సమస్య ఆర్ డి ఎస్ రైతుల సమస్య 87 వేల 500 ఎకరాలకు కాను కేవలం 20వేల ఎకరాలకు మాత్రమే పరిమితం అయినది. తుమ్మిల లిఫ్ట్‌కు సంబంధించి మల్లమ్మ కుంట, జులేకల్,



వల్లూరు రిజర్వాయర్ పూర్తి అయితే ఆర్ డి ఎస్ చివరి ఆయకట్టు డి 40 వరకు నీళ్లు పారుతాయి కానీ గతంలో పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్,కానీ ఇప్పుడు ఉన్న మీ ప్రభుత్వం మా రైతుల బాధలు మీకు పట్టవా ఇంతకు అలంపూర్ నియోజకవర్గం తెలంగాణలో ఉన్నదా లేదా. కేవలం ఓట్లకు మాత్రమే మా అలంపూర్ మీకు అవసరమా రేపు గద్వాల నియోజకవర్గ పర్యటనలో తప్పకుండా మా యొక్క ఆర్డిఎస్ రైతుల ఆగ్రహానికి గురికావడం తప్పదు. మీకు తప్పకుండా మా నియోజకవర్గ ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అయిజ మండలం పట్టణం అధ్యక్షులు గోపాల కృష్ణ, తెలుగు నర్సింహా, కంపాటి భగత్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, భీమన్నా, ఖుషి, పవన్, అజయ్ వర్మ దినేష్ తదితరులు పాలుగోన్నారు.

# కూలీల కొరతను అధిగమించిన రైతన్న

**రాజోలి, జూన్ 3 (జనంసాక్షి):** వ్యవసాయంలో కలుపు నివారణకు సాధారణంగా ఎడ్లతో దంతె పట్టడం లేదా కూలీలతో కలుపు తీయించడం చేస్తుంటారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రెండు విధానాలు రైతులకు భారంగా మారుతున్నాయి. జంట ఎద్దులు కొనుగోలు చేయాలంటే రూ.1లక్ష పైగా ఖర్చు అవుతుండగా, అద్దెకు దంతె పట్టించాలంటే ఎకరానికి సుమారు రూ.1,000 వరకు వ్యయం చేయాల్సి వస్తోంది. చిన్న, సన్నకారు రైతులకు ఇది ఆర్థికంగా భారంగా మారుతోంది. మరోవైపు గ్రామాల్లో కూలీల



కొరత తీవ్రంగా ఉండటంతో కలుపు తీత పనులకు కార్మికులు దొరకడం కష్టంగా మారింది. ఒకవేళ దొరికినా అధిక కూలి చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో సమయం ఆదా చేసుకోవడంతో పాటు కూలీల కొరత సమస్యను అధిగమించేందుకు తుమ్మిళ్ల గ్రామానికి చెందిన రైతు ఏలీయా రూ.35 వేల వ్యయంతో పవర్ వీడర్ యంత్రాన్ని కొనుగోలు చేశాడు. ఈ యంత్రం ద్వారా పొలాల్లో కలుపు తీత పనులు వేగంగా, సులభంగా పూర్తవుతున్నాయని, కూలీలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గిందని రైతు ఏలీయా తెలిపారు.

# పుటాన్ దొడ్డి వాసికి గిన్నిస్ రికార్డు

**ఎర్రవల్లి, జూన్3 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం పుటాన్ దొడ్డి గ్రామవాస్తవ్యులు గువ్వ పెద్ద బీసన్న ద్వితీయ కుమారుడు డా. రెవ, జి.బి. నాగవర్ధన్ రాజు కి ఒకటి కాదు, రెండు అధికారిక గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిళ్లను విజయవంతంగా సాధించారు. సాధించడానికి అద్భుతమైన పట్టుదల, అవసరమైన అంకితభావం అసాధారణమైన ప్రతిభకు గుర్తింపుగా మొదటి రికార్డ్ 2025 ఏప్రిల్ 04. న కర్ణాటక సంగీత సరళి స్వరాలను ఆలపిస్తు కీబోర్డ్ ప్లే చేసినందున





గిన్నిస్ రికార్డు లో నమోదు కావడం జరిగింది. అలాగే రెండవ రికార్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షమున దక్షిణ భారతదేశ శాస్త్రీయ సంగీత సరళీస్వరములతోపాటు జాతీయ గీతాన్ని ఏకదాటిగా గంటపాటు ఆలపిస్తూ ఎలక్ట్రానిక్ మ్యూజికల్ కీబోర్డ్ ప్లే చేసినందు వలన ప్రశంసా పత్రంను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ వారు అందించారు. వీరి అద్భుతమైన విజయాలు ఆచంచలమైన నిబద్ధత మానవ విజయ పరిధులను విస్తరింపజేశాయి, మనందరికీ ప్రగాఢమైన స్ఫూర్తిని అందిస్తున్నాయి. డా. రెవ, జి, బి, నాగవర్ధన్ రాజు మనప్రాంతం వారు అయినందుకు ఇది మనందరికీ గర్వకారణం. మే 29న శుక్రవారము ఈ పురస్కారం ప్రదానం చేయబడగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా మరోసారి గిన్నిస్ రికార్డు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు. గిన్నిస్ రికార్డ్ జిల్లా వాసికి రెండుసార్లు రావడం గర్వకారణం అని తెలిపారు.

# ఘనంగా ప్రపంచ సైకిలింగ్ దినోత్సవం



**మక్తల్, జూన్ 03 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సైకిలింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.మల్లారెడ్డి, విజయ కాంతారావు ఆదేశాలు మేరకు నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి కొత్త గార్లపల్లి రోడ్డు వరకు సైకిలింగ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీని అధ్యక్షుడు తాన్ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బాలబాలికలకు ఐదు కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మెమొంటోస్, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి . గోపాలం మాట్లాడుతూ ఈ రోజున సైకిల్ ప్రాముఖ్యతను ప్రజల్లో అవగాహన కల్పించుటకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోళ్ల వెంకటేష్, జి. శివకుమార్, మూర్తి, రవూఫ్, పిడి, పిఈటిలు విష్ణువర్ధన్, మీనా కుమారి, రేణుక, ఈశ్వర్, చంద్రకళ, అనూష, వినయ్, తల్లిదండ్రులు, బాలబాలికలు పాల్గొన్నారు.

# ముడుమాల్‌లో బడిబాట విజయవంతం

**- ప్రభుత్వ బడికి జై కొడుతున్న తల్లిదండ్రులు**

**కృష్ణ జూన్ 3 (జనంసాక్షి):** ఆచార్య జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ముడమాలలోని నాలుగు అంగన్వాడీ కేంద్రాల పరిధి లోని విద్యార్థుల ఇంటింటికి వెళ్ళి పూర్వ ప్రాథమిక



తరగతులకు 1వ తరగతికి అడ్మిషన్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన విద్య,ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, 2జతల దుస్తువులు, టై, బెల్ట్, షూస్, బ్యాగ్ తదితర అంశాల గురించి వివరించారు. అధేవిధంగా తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి తమ పిల్లలను చేర్పిస్తామని ప్రభుత్వ బడికి జై కొట్టారు.

బడి బాటలో భాగంగా 1వ తరగతికీ 35 అడ్మిషన్లు, ప్రీ ప్రైమరీకి 7అడ్మి షన్లు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు కుర్మన్న, భారతి, రవికుమార్, రమేష్, తిమ్మప్ప, అంగన్‌వాడీ టీచర్లు కవిత, వెంకటేశ్వ రమ్మ, దౌలత్ బీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒంటరైన చిన్నారికి మేఘన అభయహస్తం అందజేత



**వనపర్తి బ్యూరో జూన్3 (జనంసాక్షి):** అవ్వ, తాత , తల్లి, తండ్రి మృతి చెందారు, తనను ఎవరు చేరదీస్తారు అన్న ఆ చిన్నారికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నేనున్నానని భరోసా కల్పించారు. పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన రేణుక దీర్ఘకాల వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. ముదిరాజ్ కుటుంబానికి చెందిన రేణుక తల్లిదండ్రులు చనిపోయారు, భర్త లేదు, తాను చనిపోతానని తెలిసి తన చిన్నారి కూతురు భవ్యశ్రీని కంటికిరెప్పలా కాపాడుకుంటూ 5వ తరగతి వరకు చదివించింది గత కొంతకాలంగా ఆరోగ్యం సహకరించకపోవడంతో ఇంట్లోనే ఉండేది.మంగళవారం రాత్రి అనుకోకుండా ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించింది ఆసుపత్రికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోయింది.మృతి చెందడంతో ఆమె తరపు బంధువులు ఆసుపత్రి నుంచి మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చారు.తనకున్న ఒకే ఒక ఆధారం తన తల్లి చనిపోవడంతో ఆ చిన్నారి హృదయ వేదనతో ఏడ్చిన ఏడుపులు చూపరులను సైతం కన్నీళ్లు పెట్టించాయి. రేణుక మృతదేహాన్ని ఖననం చేసేందుకు కూడా ఆర్థిక స్తోమత లేకపోవడంతో గ్రామస్తులు చందాలు వేసుకుని ఆమె దహన సంస్కారాలకు తోడ్పాటు అందించారు. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తీవ్ర మనోవేదనకు గురై తక్షణ సహాయంగా 5000 రూపాయలు అందించారు. చిన్నారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆమె చదువును, బాగోగులను సైతం చూస్తానని అధైర్యం వద్దని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

# గ్రామ, వార్డు సభలను సజావుగా నిర్వహించాలి

**- ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**గద్వాల నడిగడ్డ,జూన్ 3 (జనంసాక్షి);** గ్రామ, వార్డు సభల్లో ప్రభుత్వం సూచించిన అంశాలన్నింటినీ ప్రస్తావిస్తూ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం గద్వాల కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈనెల 4, 6, 8,10వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించు సభలపై కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడారు.

సభల నిర్వహణకు షెడ్యూల్ తయారు చేసి దాని ప్రకారం ముందు కెళ్లాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఏఓలు నోడల్ అధికారులుగా ఆయా గ్రామ, వార్డు సభలను నిర్వహించాలన్నారు. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలలో రెండు వార్డులకు కలిపి ఒకచోట సభను నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించాలని పేర్కొన్నారు. ఈ సభల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వర్షపు నీరు హార్వెస్టింగ్, తదితర అంశాలపై అవగాహన కలిగించాలన్నారు. గ్రామ సభల్లోనూ రైతులకు ఆయిల్ ఫామ్, హార్టికల్చర్, ఫార్మర్ రిజిస్ట్రీ, నానో యూరియా, తదితర అంశాలపై పిపిటి ద్వారా తెలియజేయాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ అక్టోబర్ 1వ తేదీన ఫైనల్ ఓటర్ జాబితా ప్రకటనతో ముగుస్తుందని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా విధులు నిర్వహించే బిఎల్వోలు ఓటర్ల ఇంటికి వచ్చినప్పుడు అవసరమైన డాక్యుమెంట్స్ ను సమర్పించేలా ఈ సభల్లో ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. నకిలీ ఓటర్లను తొలగించేందుకు, అర్హులైన ప్రజలందరికీ ఓటుహక్కు కల్పించేందుకు భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టిందన్నారు. జనాభా గణన 2027లో భాగంగా మొదట ఇండ్ల గణన ప్రక్రియను ప్రస్తుతం నిర్వహిస్తున్నందున ఎన్యుమరేటర్లు ఏ ఒక్క ఇంటిని వదలకుండా నిర్దేశిత సమాచారాన్ని సేకరించాలన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప వానాకాలం పంటలు, విత్తనాలు, ఎరువులు, వర్షపాతం, తదితర అంశాలపై క్షుణ్ణంగా మాట్లాడారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, పలువురు జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



మనోహరాబాద్ జూన్4 (జనంసాక్షి) మనోహరాబాద్ మండల పరిధిలోని కల్లకల్ గ్రామంలో బంగారమ్మ దేవాలయం వద్ద బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుని సమక్షంలో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు జరిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమ నేత హరీష్‌రావు ఆయురారోగ్యాలతో ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని పార్టీ బలోపేతానికి వెన్నంటూ ఉండి వచ్చేసాధారణ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు తధ్యమని హర్షవ్య వ్యక్తం చేశారు తెలంగాణ గర్వించదగ్గ ఉద్యమ యోధుడు ప్రజా నాయకుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అభివృద్ధి కోసం రైతుల సంక్షేమ కోసం ప్రజా సమస్యల నిరంతరం కృషి చేసే మహా నాయకుడు గర్వించదగ్గ ప్రజానేత మాజీమంత్రి హరీష్ రావు రాష్ట్రంలో డైనమిక్ నాయకునిగా గుర్తింపు నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే నాయకుడు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తూ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నేత రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిన నాయకుడు సిద్దిపేటలో బిఆర్ఎస్ కు కంచుకోటగా మార్చడంలో ఆయనకు ఆయనే సాటి ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారుడు శేఖర్ గౌడ్ మాజీ సర్పంచ్ నాగభూషణం మాజీ జిల్లా ఉపసర్పంచ్‌ల అధ్యక్షుడు రేణు కుమార్ మాజీ జెడ్పిటిసిలు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ఉపసర్పంచ్‌లు గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నేతలు కార్యకర్తలు లక్ష్మణ్ యాదవ్ రావెల్లి నరసింహులు పాల్గొన్నారు.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై పూర్తి వివరాలు వెల్లడించాలి

**- శ్వేతపత్రం విడుదలకు బీఎస్పీ డిమాండ్**



నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 3(జనంసాక్షి): నాగర్‌కర్నూల్ పట్టణంలోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌లో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ బోనాసి రాంచందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య, జిల్లా అధ్యక్షుడు బోనాసి రాంచందర్, పార్లమెంట్ ఇన్‌చార్జీలు మిద్దె మహేష్, సి. కళ్యాణ్, ఉమ్మడి జిల్లా పార్లమెంట్ జోన్ ఇన్‌చార్జ్ పృథ్వీరాజ్ తదితరులు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన శ్వేతపత్రం మరియు డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్)ను రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ ప్రారంభమై దాదాపు పదేళ్ల గడుస్తున్నప్పటికీ పనులు ఇంకా నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు.ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందలేదని, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌లో తట్టెడు మట్టిని ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తికాకుండానే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం, 60 శాతం పూర్తయిందని ప్రభుత్వం ఎలా చెబుతోందని నిలదీశారు.ప్రాజెక్టు అంచనా వ్యయాలు పెరుగుతున్నాయే తప్ప భూ నిర్వాసితులకు న్యాయం జరగడం లేదన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున ఆ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.అలాగే నల్లగొండ జిల్లాకు నీటిని తరలిస్తున్న ప్రభుత్వం, పాలమూరు జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు జలాలను ఎందుకు కాపాడలేకపోతున్నారని ప్రశ్నించారు.

అదే సమయంలో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన వ్యక్తులపై చిన్నచిన్న అంశాలకే కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ పరిస్థితులకు నిరసనగా బీఎస్పీ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన బిజినపల్లి పోలీస్ స్టేషన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జన్ను ఆంజనేయులు, నిరటి రమేష్, నారిమళ్ల శ్రీకాంత్, శాయినపేట రాము, కాకునూరి మధు, వేముల కుర్మయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలు

నంగునూరు, జూన్ 3 (జనంసాక్షి): మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదినం పురస్కరించుకొని బుధవారం రోజు సెంటిమెంట్ ఆలయం కొనాయిపల్లి వెంకటేశ్వర ఆలయంలో మండల ప్రజా ప్రతినిధులు ,బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రత్యేక పూజ నిర్వహించి , అనంతరం కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాజగోపాల్పేట పీహెచ్సీలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. రాంపూర్ గ్రామంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్ ఆధ్వర్యంలో మిత్ర బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో 21 యూనిట్ల శ బ్లడ్ రక్తదానం చేయడం జరిగింది.ఈ రక్తదాన శిబిరం లో మాజీ సర్పంచులు,విద్యార్థి భాగం నాయకులు, అభిమానులు రక్తదానం చేసి హరీష్ రావు పై అభిమానం చాటుకున్నారు.

## శంకుస్థాపనలు, బస్సు యాత్రలకే పరిమితమైన పాలకులు




గద్వాల నడిగడ్డ,జూన్ 3 (జనంసాక్షి); శంకుస్థాపనలు,బస్సు యాత్రలకు పాలకులు పరిమితమయ్యారని జోగులాంబ గద్వాల జిల్లాలో సాగునీటిని విస్మరించారని బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, నడిగడ్డ ప్రాంతంలో ఆర్డీఎస్ ద్వారా 15.9 టి ఎం సి లు రావలసిండి కానీ జోగులాంబ గద్వాల జిల్లా వాటా నీటిని అక్రమంగా రాయలసీమ ప్రాంతంవారు,రాజోలి బండ డైవర్షన్ స్కీం రంధ్రాలను ధ్వంసం చేసి నీటిని తరలించడం ఆపేస్తామని కెసిఆర్ మేము అధికారంలోకి వస్తే అక్కడే కుర్చీ వేసుకుని కూర్చుని అరికడతానని నీటి అక్రమాన్ని నిలిపివేస్తామనిచెప్పిన కెసిఆర్ 10 సంవత్సరాలు పరిపాలన చేసిన దానిని పట్టించుకో లేదని, అలాగే డీకే అరుణ గతంలో ఆర్డీఎస్ దగ్గర ధర్నా చేస్తే రాయలసీమ గుండాలు దాడి చేయడానికి వ్యతిరేకిస్తూ మహబూబ్నగర్లో ఆమర నిరాహార దీక్ష చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్డిఎస్ నీటి వాటాని సాధిస్తామని చెప్పి నేటికీ పట్టించుకోలేదని,గట్టు మండలంలో ఎడారిగా మారిన భూములకు సాగునీరు ఇవ్వకుండా అక్కడ రైతాంగం కరువు కాటకాలతో అలమటిస్తున్నారని, తీరా గట్టు ఎత్తిపోతల పథకం శంకుస్థాపనలు చేసి ఆ పథకం నత్తనడకన నడుస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, జూరాల ప్రాజెక్టు లో ఒండ్రు మట్టి చేరి 11 టిఎంసిలు విలువ ఉండాల్సిన జూరాల నేడు కేవలం 5, 6 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉండడం వల్ల సాగునీరుకు తాగునీరుకు గద్వాల జిల్లాలో తీవ్రమైన కొరత ఏర్పడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తొలగిస్తామని నేటి వరకు కూడా పనులు ప్రారంభించలేదని, రాయపురం గట్టు మధ్య భారత్ మాల రోడ్డు మార్గం వల్ల అక్కడి ప్రజలు తమ వ్యవసాయ పొలాలకు పోవడానికి బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడం వల్ల రైతులు మూడు నెలలుగా ధర్నాలు చేస్తున్న నేటికీ పాలకులు పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా 15 వేలు ఇస్తామని కేవలం 12 వేలకి పరిమితం చేసి రెండు విడతల రైతు భరోసా ఎగ్గొట్టిందని, రుణమాఫీ పూర్తిగా చేయలేదని, శంకుస్థాపనలు శిలాఫలకాలకు బస్సు యాత్రలకే పరిమితం కాకుండా ఆచరణలో నడిగడ్డ రైతాంగానికి సాగునీటిని జిల్లావ్యాప్తంగా సాగునీరు అందించాలని తెలంగాణ రైతాంగ సమితి, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి .గోపాల్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర ప్రభాకర్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎండి సుభాన్, పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు హలీం పాషా,ఇఫ్ట్ జిల్లా కార్యదర్శి జమ్మి చెడు కార్తీక్, పిటిపిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, శీను వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా కేంద్రంలోనే పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలి

**- సీఎం రేవంత్ రెడ్డికి టిఆర్ఎస్ బహిరంగ లేఖ**



నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 3 (జనంసాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రంలోనే పూర్తిస్థాయి వైద్య సేవలను పునరుద్ధరించి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలని నారాయణపేట జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.సి ఎం. నారాయ ణపేట జిల్లాకు గురువారం విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా ప్రజల తరపున ఈ బహిరంగ లేఖ రాస్తున్నానని పేర్కొన్నారు.. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. మరోవైపు, జిల్లా కేంద్ర ప్రజ లకు అందుబాటులో ఉండాల్సిన వైద్య సేవలను పట్టణా నికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాల (మెడికల్ కాలేజీ) పరిధిలోకి తరలించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, ప్రమాదాల్లో గాయపడిన బాధితులు, అత్యవసర వైద్య సేవలు అవసరమైన పేద ప్రజలు జిల్లా కేంద్రం నుండి దూరంగా ఉన్న ఆసు పత్రికి చేరుకోవడానికి తీవ్ర కష్టాలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ దూరం ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది.జిల్లా ఏర్పడిన తర్వాత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశించినప్పటికీ, ప్రస్తుతం జిల్లా కేంద్రంలో పూర్తిస్థాయి ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. జిల్లా ఆసుపత్రిని బలోపేతం చేయడం, అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించడం, అత్యవసర సేవలు, ప్రసూతి సేవలు, ట్రామా కేర్ వంటి సేవలను జిల్లా కేంద్రంలోనే అందుబాటులో ఉంచడం అత్యంత అవసరం.ఈ సమస్యపై మేము పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళాము. నారాయణపేట జిల్లా కేంద్రంలోనే వైద్య సేవలు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సుమారు 2000 మంది ప్రజలతో భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కబ్వినతిపత్రం సమర్పించా ము. అదేవిధంగా ప్రజల వైద్య హక్కులు హరించ బడుతున్నాయనే అంశంపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యా దు చేయగా, కమిషన్ కేసు నమోదు చేసి సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసిన విషయం ప్రభు త్వ దృష్టికి తీసుకువస్తు న్నాము.అందువల్ల, మీరు నారాయణపేట జిల్లా పర్య టన సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే పునరుద్ధరించాలి. జిల్లా కేంద్రంలోనే పూర్తి స్థాయి వైద్య సేవలను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులో ఉంచాలి. గర్భిణీలు, వృద్ధులు మరియు ప్రమాద బాధితుల కోసం ప్రత్యేక అత్యవసర వైద్య విభాగాలను ఏర్పాటు చేయాలి.జిల్లా ఆసుపత్రిలో అవసరమైన వైద్యులు, నర్సులు, సిబ్బందిని నియ మించాలి.ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, మానవ హక్కులకు సంబం ధించిన ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజలపై భారాలు మోపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ : సిపిఐ

వనపర్తి రూరల్, జూన్ 03, (జనంసాక్షి): ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్న నరేంద్ర మోడీ బలమైన ప్రధాని ఎలా అవుతారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల నరసింహ ప్రశ్నించారు. బుధవారం రాత్రి జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ అధ్యక్షతన వనపర్తి సిపిఐ ఆఫీసులో జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ.. దేశాన్ని పాలించిన గత ప్రధానులు 55 వేల లక్షల కోట్లు అప్పులు చేసి ఎన్నో ప్రాజెక్టులు, పరిశ్రమలు నిర్మించి ప్రజలకు ఉపాధి చూపించారన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన 12 ఏళ్లలో సామాన్యులపై పెట్రోలు డీజిల్ వంటగ్యాస్ వాణిజ సిలిండర్ల ధరలను పెంచారన్నారు. ఫలితంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులకు భారంగా మారాయి అన్నారు. 2014 ముందు మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నారని అంతర్జాతీయ మార్కెట్లో ఆనాడు బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 108 డాలర్లు ఉండగా రూ. 65 కే లీటర్ పెట్రోల్ లభించింది అన్నారు. అయినప్పటికీ ఆనాడు బిజెపి ఆయనను బలహీనమైన ప్రధాని అని విమర్శించింది. నేడు అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 98 డాలర్లు ఉంది, కానీ పెట్రోల్ ధర మాత్రం రూ. 118 కి పెంచారన్నారు. ప్రజలపై భారం మోపిన నరేంద్ర మోడీ బలమైన ప్రధాని ఎలా అవుతారని ప్రశ్నించారు. దేశభక్తి, మత విశ్వాసాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేస్తున్నారని ప్రజలు గ్రహించి బిజెపికి బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, రైతు భరోసా చెల్లించాలని, వరి మొక్కజొన్న పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, కృష్ణవేణి, గీత, శ్రీరామ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.